మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :112 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 18-09-2024 పేజీలు :4 వెల : 2రూ

## ఫాంహౌస్ సీఎం కాను నేను పని చేసే సీఎం ని



**నమస్తే హైదరాబాద్ :** గడిచిన పదేళ్లు నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్? సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో తాను ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్? 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ 3.0 వంద రోజుల పాలన



**నమస్తే హైదరాబాద్ :** సెప్టెంబర్ 17.. ప్రత్యేకమైన రోజు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం.. ప్రధానిగా మోదీ 3వసారి బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలతోపాటు మోదీ 3.0 సర్కార్ పై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.. 2047 నాటికి భారత్?ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పనిచేస్తున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మోదీ 3.0 ప్రభుత్వం మొదటి 100 రోజులు వికసిత్ భారత్ 2047కి సంబంధించిన కీలక కార్యక్రమాలపై దృష్టి సారించినట్లు వివరించారు. ఈ 100 రోజుల్లో వివిధ రంగాల్లో ముఖ్యంగా వ్యవసాయం, మౌలిక సదుపాయాలపై రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. పౌర-కేంద్రీకృత నిర్ణయాలు పేద, మధ్యతరగతి, అట్టడుగు వర్గాలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉంటాయన్నారు. సాంకేతికత ద్వారా సులభతర వ్యాపార నిర్వహణను ప్రోత్సహించడంతోపాటు పాలనా మెరుగుదలపై మోదీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వెల్లడించారు. బీజేపీ పాలనలో ఎన్నో సంస్కరణలు, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు.అందరికీ కూడు, గూడు, గుడ్డ కల్పించేందుకు ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రధాని మోదీ మూడో సారి అధికారం చేపట్టిన మూడు నెలల్లోనే ఆ దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టారని.. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం ఏ పథకానికి ఎంత ఖర్చు చేసిందనే వివరాలను ఆయన వెల్లడించారు. అన్నదాతల సంక్షేమం, మహిళా సంక్షేమం కోసం లక్షలాది కోట్లను కేటాయించినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం 20వేలకోట్లు, నారీ శక్తి కోసం 3లక్షల కోట్లను కేటాయించామన్నారు. యువ శక్తి కోసం 2లక్షల కోట్లను కేటాయించడంతోపాటు.. ముఖ్యంగా ప్రజా సంక్షేమం కోసం లక్షల కోట్లను కేటాయించి.. అభివృద్ధి కోసం అహర్నిషలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. దళిత, బహుజన, గిరిజన వర్గాలకు ఆర్థికంగా చేయుతనిచ్చేందుకు ఎన్నో పథకాలను ప్రారంభించామని తెలిపారు. మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. విద్యా, వైద్య శాఖలపై ప్రత్యేక చొరవ తీసుకోవడంతోపాటు ఎన్నో నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. అందరికీ విద్యా, వైద్యం అందాలన్నదే తమ సంకల్పమన్నారు. సాంకేతిక యుగంలో మౌలిక సదుపాయాల కల్పన, టెక్నాలజీ డెవలప్ మెంట్ ప్రాజెక్టులు, కొత్త కొత్త ఆవిష్కరణలపై దృష్టిసారించినట్లు తెలిపారు. సిటిజన్-ఫస్ట్ అప్రోచ్‌తో పాలన కొనసాగిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన చట్టాలను రూపొందించడంతోపాటు.. ప్రజా భద్రతకు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. పాత చట్టాల స్థానంలో కొత్త క్రిమినల్ చట్టాలను రూపొందించామన్నారు. పేపర్ లీక్‌లను నిరోధించడానికి చట్టాలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో రాజ్యాంగాన్ని అణచివేయడాన్ని గుర్తుచేసుకోవడానికి జూన్ 25న 'సంవిధాన్ హత్యా దివస్' నిర్వహించనున్నట్లు తెలిపారు.

## వాళ్ల మెప్పు కోసమే రాజీవ్ విగ్రహ స్థాపన



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 17: ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సచివాలయం ఎదుట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని స్థాపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు సెప్టెంబర్ 17 సందర్భంగా తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారని.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నారని... కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుందంటూ ఎద్దేవా చేశారు.


## బాలాపూర్ లడ్డూ చరిత్ర ఇదే..

**నమస్తే హైదరాబాద్ :** వినాయక చవితి వచ్చిందంటే చాలు.. ఖైరతాబాద్ మహా గణపతి, బాలాపూర్ లడ్డూలపైన అందరి దృష్టి ఉంటుంది. నవరాత్రులు ముగిశాయి. ఖైరతాబాద్‌లోని మహా గణపతి శోభయాత్ర ప్రారంభమైంది. ఇక బాలాపూర్ లడ్డూ సైతం వేలం పాటలో రికార్డు స్థాయిలో ధర పలికింది. ఈ ఏడాది రూ.30,01,000 ధర పలికింది. కొలను శంకర్ రెడ్డి ఈ బాలాపూర్ లడ్డూను వేలం పాట ద్వారా కొనుగోలు చేశారు. గతేడాది ఇదే బాలాపూర్ లడ్డూ రూ. 27 లక్షల ధర పలికింది. నాడు ఈ లడ్డును దాసరి దయానంద్ రెడ్డి వేలంపాటలో గెలుచుకున్నారు. ఈయన స్థానికేతరుడు



కావడం గమనార్హం.

## నేడే కొత్త పథకం లాంచ్..



ఢిల్లీ: చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన పథకాన్ని తీసుకువచ్చింది. “ఎన్పీఎస్ వాత్సల్య” పేరుతో కొత్త పథకానికి ప్రధాని మోదీ సర్కార్ శ్రీకారం చుట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధికారికంగా వాత్సల్య పథకాన్ని సెప్టెంబర్ 18న ప్రారంభించనున్నారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది బడ్జెట్ సమావేశాల్లో వాత్సల్య పథకాన్ని ప్రకటించారు. ఈ మేరకు పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు దీర్ఘకాలంపాటు పెట్టుబడి పెట్టాలనుకునే వారికి సరైన పథకంగా దీన్ని ఆమె వర్ణించారు. ఈ సందర్భంగా బుధవారం రోజున పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. పింఛన్ల నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ పీఎఫ్ఆర్డీఏ, కేంద్రం ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఆర్థిక

2లో

## తెలంగాణలో వారందరికీ భారీ ఊరట.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ వాసులకు గుడ్ న్యూస్ వినిపించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా.. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఆర్థిక సాయం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచే.. అర్హులైన నిరుపేద రైతు కూలీల ఖాతాల్లో రూ.12 వేల రూపాయలు జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం (సెప్టెంబర్ 17న) రోజున మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచలో పర్యటించిన భట్టి విక్రమార్క.. దళితబంధు లబ్ధిదారులకు చెక్కులు అందించారు. రెండో విడతలో భాగంగా.. 847 కుటుంబాలకు 15 కోట్ల 54 లక్షల 32,620 రూపాయలకు సంబంధించిన మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీపి కబురు వినిపించారు. నిరంకుశ రాచరిక పరిపాలన నుంచి తెలంగాణ విముక్తి పొందినందు వల్లే.. సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించినట్టు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

2లో

## తెలంగాణలో వారందరికీ భారీ ఊరట.

ఈ ప్రకటనను వ్యతిరేకించిన వాళ్లంతా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టేనని చెప్పుకొచ్చారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ.. సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా స్వాగతిస్తారని తెలిపారు.మరోవైపు.. త్వరలోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికే భద్రాచలంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్టుగా గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూ.6 లక్షలు, ఇతర లబ్ధిదారులకు రూ.5 లక్షల చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సర్కారు అందించనుందని భట్టి విక్రమార్క తెలిపారు.

## నేడే కొత్త పథకం లాంచ్..

శాఖ ఉన్నతాధికారులు రేపు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనున్నారు. అనంతరం దానికి సంబంధించిన విధివిధానాలు వెల్లడిస్తారు.ఎన్పీఎస్ వాత్సల్య పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా దాదాపు 75ప్రాంతాల్లో ఏకకాలంలో ప్రారంభించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర మంత్రి దేశవ్యాప్తంగా స్కీమ్‌ను ప్రారంభించనున్నారు. కొంత మంది బాల బాలికలకు అక్కడే వాత్సల్య ఖాతాలు తెరిచి పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్(%ూ=ూచీ% ) మెంబర్‌షిప్ కార్డులు అందజేయనున్నారు. అలాగే స్కీమ్‌కు సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్, బ్రోచర్నీ కేంద్రమంత్రి నిర్మలా ఆవిష్కరించనున్నారు. భారత పౌరులతో పాటు ఎన్ఆర్ఐలు, ఓవర్సీస్ సిటిజెన్స్‌లూ తమ పిల్లల పేరున వాత్సల్య ఖాతాలు ప్రారంభించవచ్చు. ఏడాదికి కనీసం 1,000 జమ చేసుకునే సౌలభ్యం కూడా ఉంది. గరిష్ఠ పరిమితంటూ ఏమీ లేదు. ఈ పొదుపు ద్వారా తల్లిదండ్రులు పన్ను మినహాయింపు పొందవచ్చు. ప్రస్తుతం 80సీ కింద లభిస్తున్న రూ.1.50లక్షల మినహాయింపునకు ఇది అదనం. సెక్షన్ 80(సీసీడీ)(1బీ) కింద రూ.50వేల వరకూ అదనంగా పన్ను మినహాయింపు లభిస్తుంది. 60 ఏళ్లు నిండిన తర్వాత అప్పటివరకూ పొదుపు చేసిన సొమ్ములో 60శాతాన్ని ఏకమొత్తంగా వెనక్కి తీసుకోవచ్చు. మిగిలిన మొత్తాన్ని సాధారణ పెన్షన్ చెల్లింపుల రూపంలో ఇస్తారు. పిల్లల్లో పొదుపు, ఆర్థిక బాధ్యతలపై అవగాహన కల్పించడం ఈ పథకం ఆశయాలు అని చెప్పవచ్చు.

## విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



కాజీపేట సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్ ) పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం లో 47వ డివిజన్ డిజిల్ కాలనీ కాలనీ మెయిన్ రోడ్డు విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల నాగేష్ సత్యవరం మధుకర్ చిన్న రావుల విద్యాసాగర్ చింటూ, కమిటీ సభ్యులు నాగేశ్వరావు అంజి రెడ్డి శీను ఇమ్రాన్ శ్రీనివాస్ ప్రవీణ్ విజయ్ మరియు యూత్ మెంబర్స్ ప్రేమ్ ,తంబి, సాయి, ప్రదీప్, కాలనీవాసులు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కొండల్ రెడ్డి



పోచారం సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ కార్యలయం లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.కొండల్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి చరమ గీతం పడి తెలంగాణా ప్రాజలకు సెప్టెంబర్ 17న స్వేచ్ఛ స్వతంత్రాలు సాధించి పెట్టిన అమర వీరులను స్మరిస్తూ, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్ కమీషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు గోంగళ్ల మహేష్, నార్రి దనలక్ష్మి కాషయ్య, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, మేనేజర్ ఆంజన్ రెడ్డి, ఏ ఈ మహిపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, అఖిటీ బల్ రెడ్డి, భైర ఐలయ్య,మోటుపల్లి శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు




కాజీపేట సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్ ) భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి 74 వ పుట్టిన రోజు వేడుకలు మడికొండ గ్రామం లో బీజేపీ 46,64 డివిజన్ బీజేపీ అధ్యక్షులు దువ్వ నవీన్,పిట్టల రమేష్ ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి. ఈ యొక్క కార్యక్రమం లో 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజనా మరియు వర్ధన్నపేట కో కన్వీనర్ థౌట్రెడ్డి రవీందర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై కేకు కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశానికి మోడీ సేవలు ఇంకెంత గానో అవసరమని వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ సేవలను దేశానికి అందించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమం లో ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంద్ర మధు,జిల్లా నాయకులు అరణ్యరెడ్డి,47డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్,63డివిజన్. అధ్యక్షులు కళ్యాణ్,బోల్లికొండ వినోద్,కుక్కల రాకేష్,బైరాపక వెంకటేష్,మాచెర్ల రంజిత్,గడ్డం కిరణ్,పల్లపు కుమార్ రాజ్,ఎలకంటి సురేష్,చట్ల అజయ్,పండుగ రాజ్ కుమార్,దుపెల్లి అరవింద్,కనకం రాజ్ కుమార్,మట్టేపల్లి హేమంత్,కొలిపాక భాస్కర్,బోగి మధు,నార్లగిరి సాయి,రొయ్యల సాంబ మూర్తి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





హనుమకొండ సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్) హనుమకొండ లోని గిరిజన భావన్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అధ్యక్షతన నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో ముఖ్య అతిధిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ నైజాం రాచరిక ప్రభుత్వం రద్దు కావాలి, దున్నేవానికి భూమి ఇవ్వాలి, రైతాంగానికి భూమి హక్కులు ఇవ్వాలి, వెట్టిచాకిరీ రద్దు కావాలి, మాతృభాషలోనే విద్యాబోధన జరగాలనే ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరిగింది. ఈ పోరాట ఫలితంగా 10లక్షల ఎకరాల భూమి పంచబడింది. 3వేల గ్రామాలలో ప్రజారాజ్యం ఏర్పడింది. భూమిశిస్తులు రద్దు చేయబడినాయని అన్నారు. వెట్టి చాకిరీ రద్దయింది. అప్పటి వరకూ నిర్బంధంగా అమలు జరిగిన ఉర్దూ భాషలో విద్యాబోధన రద్దు చేయబడి తెలుగు సంస్కృతి పునరుద్దరించబడింది. అక్రమంగా రాసుకున్న అప్పుల పత్రాలు రద్దయ్యాయి. ఇంకా అనేక ఘన విజయాలు సాధించిన చరిత్ర ఎర్ర జెండా నాయకత్వాన జరిగిన తెలంగాణ పోరాటం అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని పార్టీ శ్రేణులు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని తమ్మినేని పిలుపునిచ్చారు. వీరవనిత ఐలమ్మ వర్ధంతి రోజయిన సెప్టెంబర్ 10 నుండి నిజాం సంస్థానం ఇండియాలో విలీనం జరిగిన సెప్టెంబర్ 17 వరకూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరపాలన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపును జయప్రదం చేసిన ప్రజలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు. ఈ మహత్తర పోరాటాన్ని కొంతమంది దుష్ట శక్తులు హిందూ, ముస్లింల వ్యతిరేక పోరాటంగా చిత్రీకరిస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న ముస్లిం రాజు అయినా నిజం కింద భూస్వాములు, జాగీర్దార్లయినా విస్నూర్ రాంచందర్ రెడ్డి లాంటి అనేక మంది ప్రజలపైన జరిపిన ఆకృత్యాలు అంత ఇంత కావు అని, ప్రజల పై పన్నుల పేరుతొ దోపిడీ చేసి మహిళలను చెరిచారు. వీటికి వ్యతిరేకంగా హిందూ ముస్లిం అనే తేడా లేకుండా సామజిక దోపిడీ, పీడనకు వ్యతిరేకంగానే తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి కోసం సాగిన పోరే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. ఆ పోరాటాన్ని స్మరించుకోవటానికి మాత్రమే కాదు. ఆ పోరాట కర్తవ్యాలు పూర్తి కాలేదు. మోడీ ప్రభుత్వ విధానాలు ప్రజల బతుకుల్ని బజారు పాలుజేస్తున్నాయి. సాధించుకున్న కనీస హక్కుల్ని కాలరాస్తున్నాయి. పౌర హక్కులు, ప్రజాస్వామ్యం మృగ్యం అవుతున్నాయి. తెలంగాణా సాయుద రైతాంగ పోరాట స్ఫూర్తితో ఈ ప్రజా పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళులు అని పిలుపునిచ్చారు. ఏకశిలా పార్క్ వద్ద ఉన్న సాయుధ పోరాట యోధుడు తను నాయక్ విగ్రాహానికి తమ్మినేని జిల్లా నాయకత్వం తో కలిసి పూలమాల వేశారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, డ్.తిరుపతి, జి.రాములు, కాడబోయిన లింగయ్య, లచ్చుల్ దీప జిల్లా నాయకులు టి.ఉప్పలయ్య, వాంకుడోతు వీరన్న, మంద సంపత్, డ్.భాను నాయక్, నోముల కిషోర్, కంచర్ల కుమారస్వామి, వల్లెపు రాజు, రమేష్, కుక్కమూడి రవీందర్, అశోక్, రజిత, రాఘవులు, పర్వతాలు, స్వరూప, ఓరుగంటి సాంబయ్య, జె .రమేష్, డ్.రాజేందర్, పద్మ, శ్రీకాంత్, కరుణాకర్, ఎన్టీఆర్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ -17 తెలంగాణ విద్రోహ దినంగా పాటిద్దాం.

హనుమకొండ, సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్) భూమి భుక్తి విముక్తి కోసం, దున్నే వాడిదే భూమి అనే నినాదంతో ఆనాడు తెలంగాణ ప్రజలు ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, ఆయన సైన్యం అయిన రజాకార్లకు వ్యతిరేకంగా నడిపిన సాయుధ రైతాంగా పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరిస్తూ డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంఘ రాష్ట్ర కన్వినర్ శ్రావణ్, గణేష్ లు హాజరై మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం ఆనాడు ప్రజలు నిజాం సైన్యం ఐన రజాకార్లతో పాటు భూస్వాములు, పెత్తందారులు, జగిర్ధారులకు వ్యతిరేకంగా ఉవ్వేత్తున సాగుతున్న సాయుధ పోరాటం క్రమంగా తెలంగాణ ప్రాంతమంతా వ్యాపిస్తున్న తరుణంలో ఈ పోరాటానికి కమ్యూనిస్టులు తోడై వేలది గ్రామాలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేసి, పది లక్షల భూములను ప్రజలకు పంచారన్నారు. అలాగే సాగుతున్న ఈ సాయుధ పోరాట ప్రభావం ఇతర ప్రాంతాలపై పడి కమ్యూనిస్టులు బలపడుతారనే భయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తో కుమ్మక్కై, ఆపరేషన్ పోలో అనే సైనిక చర్యతో పటేల్ సైన్యం తెలంగాణ




ప్రాంతంపై దండేత్తి ఇక్కడి సాయుధ పోరాటాన్ని అణిచివేసి, కమ్యూనిస్టులతో పాటు అమాయకమైన వేలాది ప్రజలను అక్రమంగా జైలులో బందించారన్నారు. ఆ సైనిక చర్యలో వేలాది అమాయక ప్రజలను కమ్యూనిస్టు అనే నేపంతో కాల్చి చంపి, మహిళలపై హత్యాచారాలు, మానభంగాలు చేసి ప్రజలను హింసించచేవారని వారు మాట్లాడారు. ఆపరేషన్ పోలో సైనిక చర్య తర్వాత సెప్టెంబర్ -17 న అప్పటి భారత ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతాన్ని ప్రజల అభిప్రాయ సేకరణ లేకుండా భారతదేశంలో కలిపారని, ప్రశ్నిణించిన కమ్యూనిస్టను, ప్రజలను చిత్ర హింసలు పెడుతూ అప్పటి పటేల్ సైన్యం ప్రజల పట్ల కర్కషంగా ప్రవర్తించరాని ఈ ఆపరేషన్ పోలో అనేది ఒక భూటకపు చర్య అని వారు మాట్లాడుతూ ఈ సెప్టెంబర్ -17 ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దీనమే అని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కన్వినర్ ఉప్పుల శివ, శరత్, శివ, నరేందర్, మహేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చరణ్, అశోక్, సుచేందర్, రాక్షత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు




నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" ఘనంగా నిర్వహించారు.ఈ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జోనల్,సర్కిల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



కాజిపేట్ సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్ )సెప్టెంబర్ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలం కడిపికొండ లో నాయకులు నర్మెట వేణు గోపాల్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కట్కూరి రమేష్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో %ూాజూ% వైస్ చైర్మన్ గంగుల శ్రీ నివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నర్మెట వెంకటరమణ గౌడ్,బస్కె క్రిష్ణ,నర్మెట సుధాకర్,బత్తిని విజ్జి గిరి, శీలం రమేష్, నాగపురి రాజయ్య,నాయిని యాదగిరి,దమెరుప్పుల కోటేశ్వరరావు,%ణతీ% శ్రీ నివాస్ బోళ్ళ లక్ష్మీ నారాయణ,గరిగె రాజు,గరిగె శ్రీ ధర్, కట్కూరి రేవంత్,పైడిపాల శ్రీ నివాస్,సాయిప్రేమ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడికి రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



నమస్తే హైదరాబాద్ ,శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కరుణా, కటాక్షం ప్రజలపై తప్పక ఉంటుందన్నారు.ఆ గణనాథుడు ప్రతి మనిషి అజ్ఞానాన్ని తొలగించి మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరారు.హిందూ బంధువులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఉత్సవం వినాయక చవితి అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు రాజ నాయక్,రంగస్వామి,సురేష్,రాజు, పల్లేపు చంద్రమౌళి, వెంకటేష్ , నగేష్,చిన్న, తింకు, క్రాంతి ,శివ, నర్సింగ్ రావు,గణేష్ కమిటీ సభ్యులు,స్థానిక నేతలు,భక్తులు,బస్తి వాసులు ,కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : ప్రజలకు ఇబ్బంది కలగకుండా అభివృద్ధి పనులను చేపట్టాలని పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కాలనీ లో రూ. 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆయన పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు.రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక పై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశారని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో గోకుల్ ప్లాట్స్ నాయకులు సాంబశివరావు, బ్రిక్ శ్రీనివాస్ ,గుమ్మడి శ్రీనివాస్,పితాని శ్రీనివాస్, సంజీవ రెడ్డి, శివాజీ,బృందరావు, సాంబయ్య, ప్రభాకర్, కృష్ణ, అష్రాఫ్, కరీం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన నల్ల శ్రీరాములు ..



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా. జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ.ప్రజల వద్దకు పాలన గత ప్రభుత్వం లాగా ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజా సమస్యలకు దూరంగా ఉండి పరిపాలించిన నాయకుల లాగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు తీసుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య. మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు , ఎస్టి సెల్ అధ్యక్షుడు సజ్జ నాయక్, ఎండి రసూల్ , సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, ఓడపెల్లి రవి, బోనగిరి యాకస్వామి, పులిగిల్లా వెంకన్న, ఎన్ ఎస్ యు అధ్యక్షుడు కొంగరి ఉమేష్, గుగులోత్ నరేందర్, ఓడపెల్లి పుల్లయ్య , భూక్యా యదన్న,లోడంగి అశోక్ దారవత్ రవీందర్, పురుషోత్తం కృష్ణా, కూకట్ల కొమురయ్య, వంగ దశరథ, వారికేలా రతన్, తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షుల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నేడు ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయనున్న ఎమ్మెల్యేలు మందుల సామేల్, యశస్విని రెడ్డి

## కాంగ్రెస్ నేతలు ఆకుల బుచ్చిబాబు, తొడుసు లింగయ్య

నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 17 ) నేడు బుధవారం ఉదయం 11:30 గంటలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లు కలిసి పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల వద్ద ఉన్న బయ్యన్న రిజర్వాయర్ స్టేజ్ – 2 దగ్గర ఎస్సారెస్పీ కాలువ ద్వారా గోదావరి నీటిని విడుదల చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రైతు నేస్తం, రైతుబిడ్డ, రైతన్నల కష్టాలు తెలిసిన కష్టజీవి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో ఇంత మంచి ఎమ్మెల్యేను ప్రజలు ఎన్నడూ చూడలేదని ప్రజల కష్టనష్టాలు తెలిసినోడు, అన్నా అంటే నేనున్నానంటూ ప్రజల సమస్యల్ని పరిష్కరించడంలో సుప్రసిద్ధుడని, నిత్యం నియోజకవర్గ ప్రజల వెన్నంటి ఉండే మహా నాయకుడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్, కన్నెబోయిన వెంకట భిక్షం,నాతి వీరమల్లు, నరసింహారెడ్డి,జాజుల వీరయ్య,పొదిల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు.



నాగారం, నమస్తే హైదరాబాద్ :(సెప్టెంబర్ 17) తెలంగాణ విమోచన మరియు ప్రజా పాలన దినోత్సవ వేడుకలు మంగళవారం నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో బ్రహ్మయ్య పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ బాబురావు ఇరిగేషన్ కార్యాలయంలో డి ఈ పిచ్చయ్య ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో దారా శ్రీనివాస్ పోలీస్ స్టేషన్లో ఎస్సై ఐలయ్య వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో కృష్ణకాంత్ సబ్ స్టేషన్ లో ఏఈ మహేంద్రనాథ్ మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపిఎం శోభారాణి లు జాతీయా జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు ఎంపీఓ మారయ్య ఏఎస్ఐ వెంకట్ రాములు లైన్మెన్ విజయ్ ఏపీవో రవి తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుల స్వాగతం పలకడానికి వేదికను ఏర్పాటు చేసిన భాగ్యనగర్ ఉత్సవ సమితి



బోడుప్పల్ సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్).మేడ్చల్ జిల్లా, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ శాఖ ఆధ్వర్యంలో బోడుప్పల్ గణనాథులకు స్వాగతం పలకడానికి స్వాగత వేదికను బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహము వద్ద ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బోడుప్పల్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ అన్న, కార్పొరేటర్ సామల పవన్, బోడుప్పల్ కాలనీల ఫెడరేషన్ సభ్యులు రాపోలు రాములు, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లోకేష్ , రాసాల నర్సింగ్ యాదవ్, పాల్గొని గణనాథులకు పూజ చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ శాఖ వారు నిర్వహించడం జరిగింది, కన్వీనర్ జెడికే సుధాకర్ యాదవ్, కో కన్వీనర్లు తుప్పత్ ఆనంద్, చినిగళ్ల వినయ్, నూకల సాయి నరేందర్, కడకంచి కిరణ్, సిలువేరు శంకర్, దేవరకొండ వెంకటాచారి, బజార్ కిరణ్, జక్కా ప్రవీణ్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# వేలం పాటలో లడ్డు, శాలువా కైవసం చేసుకున్న కొంతం అనిత అంజిరెడ్డి





ఘట్కేసర్ సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని, శివ రెడ్డి గూడా లో హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వేలం పాటలో లడ్డును 64,000 రూపాయలతో, శాలువాను 10,500 రూపాయలతో కైవసం చేసుకున్న కొంతం అనిత అంజిరెడ్డి. తను మాట్లాడుతూ లడ్డు వేలం పాటలో తనకు దక్కడం అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంతం రామ్ రెడ్డి, కొంతం అంజిరెడ్డి, కొంతం నరసింహారెడ్డి, కొంతం అశోక్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, కొంతం ఓంకార్ రెడ్డి, మిరియాల సతీష్ యాదవ్, బతుకుల సునీల్ కుమార్ గౌడ్, ఎం సుధాకర్, కొంతం శివ రెడ్డి, కొంతం ఆకాష్ రెడ్డి, నడిగొట్టు రామ కృష్ణ, దయ్యాల శ్యామ్, దయ్యాల రామ్, మిరియాల అరవింద్ యాదవ్, ఆర్ చిరంజీవి, ఎస్ ఓంకార్, ఎస్ కిరణ్, మాదిరెడ్డి రిత్విక్ రెడ్డి, వై సాయిరాం, ఏ మనోహర్, వై మల్లికార్జున్, సమీర్, మద్ది రెడ్డి హర్ష రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగిసిన గణపతి దీక్షలు



కాజీపేట్ సెప్టెంబర్ 17 (నమస్తే హైదరాబాద్ ) కాజీపేట శ్వేతార్కలో జరిగిన 16రోజుల నవరాత్రోత్సవ- కళ్యాణోత్సవాలలో దీక్షా స్వాములు భక్తుల సందడితో దేవాలయం కిటకిటలాడింది 2024వ సంవత్సరానికి గాను చాలామంది భక్తులు గణపతి దీక్ష తీసుకోవడం జరిగింది. అష్టోత్తర 108రోజుల,మండలం41 రోజుల, అర్ధమండలం 21రోజుల,16 రోజుల, 11 రోజులు దీక్ష తీసుకున్న భక్తుల ఈరోజు గణపతి దీక్ష విరమించి నారికేళ్ళ బంది నిర్వహించారు ఉదయం 6 గంటలకు జరుపబడిన అన్నాభిషేకం మరియు గణపతి జ్యోతి దర్శనం తీసుకొని అష్ట ద్రవ్యాలతో గణేశ ముడి చేసుకొని కాజీపేట రైల్వే స్టేషన్ మీదుగా నగర సంకీర్తన చేసి హోమంలో ఈరుముడి వేశారు. అనంతరం నారికేళ బందీ చేసి దీక్ష విరమణ పొందారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులందరికీ అన్నపూర్ణా భవనంలో భక్తులకు అన్నప్రసాదమును జరిపారు. నిన్న సాయంత్రం సిద్ధి బుద్ధి శ్వేతర్క గణపతి మహా కళ్యాణం నిర్వహించడమైనది.

# పసునూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గా బి చంద్రబాబు



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 17 ) మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గా బి చంద్రబాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇమాంపేట మోడల్ స్కూల్ నుండి బదిలీపై పసునూరు మోడల్ స్కూల్ కి వచ్చారు గతంలో ఇక్కడ ప్రిన్సిపల్ గా పనిచేసిన కుంట రమేష్ బదిలీపై గుండాల మండలానికి వెళ్లారు.

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో ధారా శ్రీనివాస్



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 17) మండల పరిధిలోని పసునూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ఎంపీడీవో దారా శ్రీనివాస్ పాల్గొని మానవహారం నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బింగి శ్రీనివాస్,వెలుగు వెంకన్న,పసునూరు కార్యదర్శి నజీర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన పావని జంగయ్య



ఘాట్ కేసర్ సెప్టెంబర్ 17 (నమస్తే హైదరబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పురపాలక సంఘం నందు ఉదయం 10 గంటలకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఘాట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య చే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా మన ఘట్కేసర్ మున్సిపల్ పరిశుభ్రంగా ఉంచుతానని ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది. ఆనంతరం స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా మాస్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్ డి ఎం ఏ శ్రీనివాస్ రావు, కమిషనర్ యం డి సాబేర్ అలీ, కౌన్సిల్ సభ్యులు సి హెచ్ వెంకట్ రెడ్డి, శ్రీమతి కే రమాదేవి, శ్రీమతి బి సంగీత, బి ఆంజనేయులు, కే మల్లేష్, బి నరేష్ యాదవ్, బి నర్సింగ్ రావు మరియు మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు .


# షేక్ బందగి స్థూపానికి నివాళులర్పించిన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెల పల్లి శ్రీనివాసరావు -జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యములో సాగిన తెలంగాణ రైతంగా సాయుధ పోరాట76వ వార్షికోత్సవాలు భాగంగా దేవరుప్పుల మండల కామరెడ్డి గూడెం స్టేజ్ వద్ద షేక్ బందగి స్థూపానికి పూలమాల వేసిన రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కెల పల్లి శ్రీనివాసరావు. జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజిరెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 3 వేల గ్రామాలు విముక్తమయ్యాయి . ఈ ప్రభంజనంలో ఊరూరా గ్రామ రక్షణ కమిటీలు ఏర్పడ్డాయి. పది లక్షల ఎకరాలు భూమిని ప్రజలు స్వాధీనం చేసుకున్నారు . గ్రామాలలో ప్రజాపాలన మొదలైంది . చివరికి నిజం రాజు కలుగులో దాకోవలసిన పరిస్థితిని ప్రజా ఉద్యమం సృష్టించింది . ఈ రాచరికం కూలిపోతున్న దేశంలో సంస్థానాల విలీనం పేరుతో సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. యూనియన్ సైన్యం నిజంగానే నిజంగా గద్దె దించుతుందని ప్రజలు భావించారు. అందుకే ఆ సమయంలో భారత సైన్యానికి ప్రజలు డబ్బులు నగలు ఆహారం వస్తే సంపాదన విరాళంగా ఇచ్చి స్వాగతం పలికారు. కానీ ప్రజల ఆశయాలకు విభిన్నంగా ఇక్కడికి వచ్చిన పటేల్ సైన్యం అని కొనియాడారు. ఈ పోరాటంలో 5000 మంది కమ్యూనిస్టులు రక్తం దార పోశారు. నిర్మల గ్రామానికి చెందిన ఎండి అబ్బాస్, సీతారాంపురం గ్రామానికి చెందిన వాడపల్లి అంజయ్య, సిపిఐ పార్టీలో చేరిన ఈ కార్యక్రమంలోని. కామ్రేడ్ మండల కార్యదర్శి సిపిఐ జీడి ఎల్లయ్య. బిల్లా తిరుపతిరెడ్డి, మహిళా సంఘం సుగుణమ్మ, నల్ల నరసింహులు కూతురు అరుణ, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా సమితి సభ్యులు, బెజగం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం





పీర్జాదిగూడ (నమస్తే హైదరాబాద్) : మేడిపల్లి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రాంగణంలో గత 14 సంవత్సరాలుగా విశ్వకర్మ యజ్ఞం మహోత్సవ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తూ 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టి సందర్భంగా మేడిపల్లి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ చారి ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర చారి కోశాధికారి వెంకటాచారి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

విశ్వకర్మ యజ్ఞం మహోత్సవ పాల్గొన్న పలువురు రాజకీయ ప్రముఖులు...

మేడిపల్లి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞం మహోత్సవంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ పాల్గొని విశ్వకర్మ భగవాన్ ని దర్శించుకొని, అన్ని రంగాల నిపుణులకు కార్మికులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు....కాలజ్ఞానకర్త జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి యజ్ఞ మహోత్సవానికి టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రష్ యాదవ్ హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిధులను శాలువాలతో సత్కరించారు.యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో గురువు వీరధర్మజ స్వామి పాల్గొని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వకర్మ యొక్క ప్రాముఖ్యతను విశ్వకర్మ లేని సృష్టి లేదని ఈ సందర్భంగా బోధలను తెలియజేశారు. శివాజీ ఫౌండేషన్ చైర్మన్ సిడి చౌహన్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కృష్ణాచారి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు బెజ్జంకి శ్రీనివాస్ చారి,ఎన్ మహేష్ చారి, శ్రీరామోజు వేణు చారి, కుమార్ చారి , శేఖర్ చారి, బాలా చారి, పి సంతోష్ చారి కృష్ణ బ్రహ్మాచారి మరియు సుదర్శన చారి, శ్రీనివాస చారి, కుమారస్వామి చారి తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ లడ్డు ప్రసాదాన్ని వేలంలో రూ. 31,116/- పుత్కనూరి సంతోష్ చారి దక్కించుకున్నారు. శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం బిఆర్ఎస్ శ్రేణులు..





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :సెప్టెంబర్ 17, జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాల్సిన చోట, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుకు నిరసనగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ %ా%. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడమంటే తెలంగాణ తల్లిని అవమానించైనా సరే.. ఢిల్లీ బాస్‌లు, సోనియా మెప్పు పొందాలనే ఆతృత కనిపిస్తున్నదని మండిపడ్డారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ%ా%తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలైన బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం, తెలంగాణ అమరుల స్ఫూర్తికి ప్రతీక అయిన అమరజ్యోతి కట్టడం మధ్య లో తెలంగాణకు సంబంధమే లేని ఓ పార్టీకి చెందిన రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం శోచనీయమని విచారం వ్యక్తంచేశారు. కేవలం తన ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునేందుకు తెలంగాణ ఆత్మను తాకట్టు పెట్టరని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగుమనోరంజన్ రెడ్డి, జావేద్ ఖాన్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, యసారం శ్రీనివాస్, శంకర్ రావు, మల్లం వెంకటేష్ గౌడ్, జోగిరెడ్డి, జోసెఫ్ రెడ్డి పార్టీ నాయకులి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..